## రడం చి" చాన్విత కేశఖండన మహోత్సవానికి మేకల నాగన్న యాదవ్



**తొలి అక్షరం/కురవి ఫిబ్రవరి 23:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో రాజోలు గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ రడం, వీరన్న – శ్వేత దంపతుల చి"" ల సౌ" కుమార్తె చాన్విత కు కేశఖండన మహోత్సవం నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేకల నాగన్న యాదవ్ పాప చిరకాలం నిండు నూరేళ్లుగా చల్లగా దేవుళ్ళ కృప ఎల్లప్పుడూ పాపపై ఉండాలని ఆ దేవుని ఆ దేవుని మనసారా కోరుకుంటూ ఆశీర్వదించడం జరిగింది. మేకల, నాగన్న యాదవ్ పగడాల,మల్లయ్య తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల, దిలీప్ అంబటి, గోవర్ధన్ పాల్గొన్నారు

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికిర శివారు లోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బక్కి కవిత, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, ఏజిపి బండి శివకుమార్,గుడి పూజారి చెవ్వ బిక్షపతి, యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య,చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య,సంఘనీ మధుకర్ వడ్డే సురేష్, మామిళ్ళ మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, శేఖర్, బత్తిని శ్రీధర్, నల్లపురాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుని ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 23:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన రామారపు రవిబివసంత దంపతుల కుమార్తె రిత్విక, వర్షిని సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన సోంటిరెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 23:** నెక్కొండలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంగరి సూరయ్య నూతన గృహ నిర్మాణం చేసినారు. ఈ గృహప్రవేశానికి శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



# శివమాల మండల 41వ దీక్ష చేసి ఇరుముడి కట్టి శ్రీశైలం బయలుదేరిన గురు స్వాములు శివ స్వాములు















**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఫిబ్రవరి 23:** శివమాల మండల 41వ దీక్ష చేసి ఇరుముడి కట్టి శ్రీశైలం బయలుదేరిన గురుస్వాములు శివ స్వాములు అని గురుస్వాములు టేకు సమ్మయ్య నర్కుటి అబ్బసామి తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ అన్నారు. 2025 సంవత్సరం జనవరి 10వ తారీకున శివ మండల 41వ రోజుల శివ దీక్ష ధరించిన శివ స్వాములు దాట్ల తొర్రూర్ రేపోని కుమ్మరికుంట్ల దంతాలపల్లి బంజారా గ్రామస్తులు ధరించి శనివారం గురుస్వాములు తొర్రూర్ టేకు సమ్మయ్య ఆధ్వర్యంలో దాట్ల నర్కుటి అబ్బ స్వామి ఆధ్వర్యంలో గురుస్వాములు శివ స్వాములు ఇరుముడి కట్టి శ్రీశైలం బయలుదేరి శనివారం శ్రీశైలంలో మల్లికార్జున స్వామికి ఇరుముడి అప్పజెప్పి గురుస్వామి టేకు సమ్మయ్య తో శ్రీశైలం కాణిపాక తిరుపతి శ్రీకాళహస్తి యాత్రకు కొంతమంది బయలుదేరారు. మిగతా కొంతమంది గురుస్వామి నర్కుటి అబ్బ స్వామి తో శ్రీశైలం యాగంటి జోగులమ్మ యాత్రలకు బయలుదేరారు. గురుస్వామి టేకు సమ్మయ్య తో తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి దంపతులు పస్తం సాంబ లక్ష్మీ సార మరియు పూజారి కళ్యాణి సారయ్య అల్లం శ్యామ్ అల్లం వెంకన్న తూర్పాటి శంకర్ గంధం కృష్ణ నర్కుటి అనిల్ నర్కుటి రాకేష్ టేకి సాగర్ శివ స్వాములు ఉన్నారు గురుస్వామి నర్కుటి అబ్బస్వామి తో గురుస్వాములు కిన్నెర సమ్మయ్య తూర్పాటి శివగోపాల్ కంన్నుగురి వెంకన్న పేర్ల సమ్మయ్య తూర్పాటి జీవ,నర్కుటి సాయి నర్కుటి జంపా ఉన్నారు ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ. శివయ్య ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రతి సంవత్సరం శివ స్వాములు అధిక సంఖ్యలో పెరగాలని భగవంతుని కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల తొర్రూర్ రేపోని కుమ్మరికుంట్ల దంతాలపల్లి బంజర శివ స్వాములు పాల్గొన్నారు

# 250 చదరపు గజముల స్థలం పొందే దిశగా తెలంగాణ ఉద్యమకారులు మరోపోరాటానికి కార్యచరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 23:** ఈరోజు మహబూబాబాద్ పట్టణ శివారులోని ఒక కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి ఉద్యమ కారుడికి ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించినట్టు 250 చదరపు గజముల స్థలం ఇవ్వాలని, లేనిపక్షంలో దానినిసాధించడానికి మరో ఉద్యమానికి పూనుకోవాలని ఉద్యమకారులంతా ఏకకంఠంతోపిలుపునిచ్చారు. గత ప్రభుత్వం లో మోసపోయిన తమకు ఈ ప్రభుత్వం కూడా కాలం దాటవేసే ధోరణిలో ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యమకారులు ఇళ్ల స్థలాలను పొందాలని అందరూముక్తకంఠంతో తీర్మానించారు. ఈ సాధనలో ఎన్ని సాధక బాధకాలున్నా వెనుకడుగు వేసేది లేదని ఉద్యమ కారులు అభిప్రాయపడ్డారు. ఐదారు నెలల్లో స్థానిక ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఈ లోపు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చి స్థలం సాధించుకోవాలని ఉద్యమకారులుపట్టుదలతో కృషి చేయాలని అందరూ తీర్మానించారు. వంద రోజులలో ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వకపోవడంతో మహబూబాబాద్ఉద్యమకారులు తీవ్రమైన ఆవేశంతో,ఆవేదనతో





ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థలఎన్నికల సమయంలో అధికార పార్టీ ప్రచారానికి కూడా ఉద్యమకారులు అడ్డుకునే ప్రయత్నాలు సైతం చేయడానికి వెనుకడుగు వేయకూడదని తీర్మానించారు. గత ప్రభుత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న భూ అక్రమాణదారులు ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో కూడా లోపాయి కారిగా ఆ స్థలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు ఉద్యమకారులు మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న అక్రమణ దారులు ఆ ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని,లేనిపక్షంలో ఆ ప్రభుత్వం స్థలాలలో ఉద్యమకారులు ప్రవేశిస్తారని ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న భూ అక్రమాణదారులకు ఉద్యమకారులు హెచ్చరించారు. ఇళ్ల స్థలాల కోసం ఎలాంటి ఉద్యమాలకైనా వెనకడుగు వేయమని ముక్తకంఠంతో తీర్మానించారు. ఇళ్ల స్థలాల విషయంలో స్థానిక ఎమ్మెల్యే ,ఎంపీల లపై చీర స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని, వారు సైతం ఉద్యమకారులను పూర్తిస్థాయిలో సహకరించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అహ్మద్ ఖాన్, దార్ల శివరాజ్, పుచ్చకాయల రామకృష్ణ ,చెక్కల అశోక్, తెలంగాణ శ్రీను, పొన్నాల యుగేందర్, ఇంతియాజ్,నాసర్,గుంజే హన్మంతు అంబరీష,లతోపాటు దాదాపు 40మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ డివిజన్ ఆధ్వర్యంలో

# విద్యార్థుల సంక్షేమ వసతి గృహాల సందర్శన





**● సంక్షేమ వసతి గృహాల పరిస్థితిని సమీక్షించిన ఏఐఎస్ఎఫ్ నేతలు ● విద్యార్థుల సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన చేసిన రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి23:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) షాద్ నగర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన షాద్ నగర్ డివిజన్లోని ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి, అక్కడి విద్యార్థుల సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... చదువులో శ్రద్ధ వహించాలని, పరీక్షల సమయంలో క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కుల గురించి తెలిసి, సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, అన్ని రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేలా ముందుకు సాగాలని ఆయన సూచించారు. అదనంగా, మూడోనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, స్వయం అభివృద్ధికి దోహదపడే మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ డివిజన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్, సహాయ కార్యదర్శి సాయి చవన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సమస్యలను ఈ సందర్భంగా వెలువరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది. విద్యార్థుల సంక్షేమం, అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచడంలో ఏఐఎస్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఆకాష్ నాయక్, నాయకులు తెలిపారు.

